# తొలి అక్షరం
తెలుగు దిన పత్రిక
చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు
ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 265 పేజీలు - 6 శుక్రవారం 16 ఆగస్టు 2024

**విలేకరులు కావలెను**
తొలి అక్షరం తెలుగు దిన పత్రిక
వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

# ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

- తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి
- ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలి
- ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర
- వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కల
- వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం
- దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
- అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట
- అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్
- వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్ల పెరుగుదల
- నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత
- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ సందేశం
- వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ



**తొలి అక్షరం/ఢిల్లీ,ఆగస్టు 15 :** భారత దేశ ప్రజల కలు సాకారమయ్యే రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని మోడీ తెలిపారు. 2047 నాటికి విసిత్ భారత్ మనందరి లక్ష్యమని స్పష్టం చేశారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందన్నారు. వికసిత్ భారత్ 2047 నినాదం తమది అని, 140 కోట్ల మంది కలల తీర్మానం అని వివరాలు 2లో



# ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి చూపాం

- హరీష్ రావు...రాజీనామా చేసి నీ ధైర్యం చూపాలి
- లేదా అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలి
- వైరా సభలో సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం మా నైజం
- వైరాలో చివరి విడత రుణమాఫీకి శ్రీకారం
- మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ

2లో

# రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం


- మాఫీ జరగనందువల్లనే రాహుల్ రాష్ట్రానికి రాలేదు
- అప్పుడు కరెంట్ పోతే వార్త.. ఇప్పుడు కరెంట్ ఉంటే వార్త
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 15 :** కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు ఆరోపించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో, జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉండయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్ధం చెప్పారని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చిరించారు. 'ఎమ్మెల్యేలు వివరాలు 2లో

## స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



2లో



## స్వాతంత్ర వేడుకల్లో కనిపించని కేసీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 15 :** మాజీ సీఎం, కేసీఆర్ స్వాతంత్ర దినోత్సవంలో ఎక్కడా పాల్గొన్నట్లు కనిపిం చలేదు. రాష్ట్రంలో జరిగే పండుగలకు, వేడుకలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపే కేసీఆర్ ఈ సారి వేడుకలకు దూరంగా ఉన్నారు. దీనికి కారణం ఏమైఉంటుందా అని రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గామారింది. కాగా మెదక్ స్వాతంత్ర వేడుకల ఆహ్వాన పత్రికలో కేసీఆర్ పేరు చివరిలో వేశారు. దీనిపై బీఆర్ఎస్ వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ రుణమాఫీ పచ్చి అబద్దం..!



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 15 :** మేము మొదటి దఫాలో లక్ష రూపాయల రుణమాఫీ 35లక్షల మంది రైతులకు చేస్తేనే దాదాపు 17వేల కోట్లు అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటరా, 17,869 కోట్లు మాత్రమే అవుతాయా..ఈ ఒక్క విషయ ంతోనే కాంగ్రెస్ రుణమాఫీ పచ్చి అబద్దం అని తేలిపోతున్నది అని హరీష్ రావ్ అన్నారు. మీరు దగా చేశారనన్నది స్పష్టంగా తేలిపోయిన తర్వాత రాజీనామా ఎవరు చేయాలి..? ఏటిలో దుంకి ఎవరు చావాలి..? నోటికి వచ్చినట్లు దిగజారుడు భాషలో BRSను తిడితేనో, తెచ్చిపెట్టుకున్న ఆవేశంతో రంకెలు వేస్తేనో అబద్దాలు నిజాలైపోవు అని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి నువ్వు రైతు ద్రోహానికి మాత్రమే కాదు, దైవ ద్రోహానికి పాల్పడ్డావు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పి నువ్వు చేసిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కానీ నీకు ఆ సంస్కారం లేదు. నీలో ఉన్నది వికారమే తప్ప, సంస్కారం కా దు. ముఖ్యమంత్రి స్థాయిలో నువ్వు మాట తప్పినందుకు ఆ దేవుళ్లు తెలంగాణ మీద ఎక్కడ ఆగ్రహిస్తారో, నువ్వు చేసిన పాపఫలితం ప్రజలకు ఎక్కడ శాపంగా మారుతుందో అని నేను ఆందోళనకు గురవుతున్నాను. ఆయన ఏ దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట తప్పండో ఆ దేవుళ్లందరి దగ్గరికి త్వరలో నేనే స్వయంగా పోతా. రేవంత్ రెడ్డి చేసిన తప్పు తెలంగాణ ప్రజలకు ముప్పుగా మారొద్దని ఆ దేవుళ్లను ప్రార్థించి వస్తాను అని హరీష్ రావ్ అన్నారు.

# గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు



**తొలి అక్షరం/గుడివాడ,ఆగస్టు 15:** కృష్ణా జిల్లా గుడివాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు తోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. "దివంగత ఎన్టీఆర్ అడుగుజాడల్లో తమ ప్రభుత్వం పయనిస్తోంది.మాది పేదల ప్రభుత్వం. ఆర్థిక కష్టాలున్నప్పటికీ సామాజిక పింఛన్లు పెంచి అందిస్తున్నాం. పేదల ఆకలి తీర్చేందుకు నేటి నుంచి 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చి ప్రజలు భాగస్వాములు కావాలి. పుట్టినరోజు, పెళ్లి రోజు, శుభకార్యాల రోజున విరాళాలు ఇస్తే మీ పేరున భోజనం పెడతాం' అని తెలిపారు. అనంతరం పేదలతో కలిసి చంద్రబాబు దంపతులు భోజనం చేశారు.

# రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుపై హైకోర్టుకు వెళ్లాం. మిగతా వారిపై కూడా సుప్రీంకోర్టుకు వెళతాం. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో స్వల్ప తేడాతో ఓడిపోయాం. నేతలు, కార్యకర్తలు బాధపడాల్సిన పనిలేదు, భయపడాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారు. సీఎం రేవంత్ రెడ్డి 8 నెలల పాలనలో రాష్ట్రంలో కరెంట్ మాయమైంది. కేసీఆర్ పాలనలో కరెంట్ పోతే వార్త, రేవంత్ పాలనలో కరెంట్ ఉంటే వార్త. ఊసరవెల్లులు పాలన చేస్తే తొండలు, బల్లుల వల్ల కూడా కరెంట్ పోతుంది. నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ యువతకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇస్తోంది. ఆగస్టు 15 వచ్చినా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అందుకే రాహుల్ గాంధీ రమ్మన్నా రావడం లేదు. రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వరు. ఆసరా రూ.4 వేలు పెంచుతాం అని మాట తప్పారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా రేవంత్ రేవంత్ సోదరులే కనిపిస్తున్నారు. ఇది కుటుంబ పాలన కాదా? కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలి. లేదంటే ప్రజల్లోనే వారి వైఫల్యాలను ఎండగడతాం. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ. వెయ్యి కోట్ల టెండర్ ఇచ్చారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ మాట్లాడుతున్నారు. ఇలా అబద్దాలు చెబితే ఎవరైనా నమ్ముతారా? 2019లోనే మా సర్కార్‌తో కాగ్నిజెంట్ ఒప్పందం చేసుకుంది. కాగ్నిజెంట్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చినట్లుగా కవరింగ్ ఇస్తున్నారు. మాయ మాటలు, స్టంట్లతో ప్రభుత్వం ఎక్కువ రోజులు నడపలేరు' అని కేటీఆర్ పేర్కొన్నారు. '2014లో కాంగ్రెస్ సర్కార్ మాకు రాష్ట్రాన్ని అప్పజెప్పిన నాటికి తెలంగాణ రూ.300 కోట్ల రెవెన్యూ మిగులు రాష్ట్రం. 2023లో మేము తిరిగి రాష్ట్రాన్ని అప్పగించే నాటికి రూ.5 వేల 900 కోట్ల రెవెన్యూ మిగులు ఉంది. అప్పులు చేస్తే రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఎలా ఉంటుంది. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకోవడానికి మాకేం ఖర్మ. మాకు ఒప్పందం ఉంటే మా ఇంటి ఆడ బిడ్డ ఇన్ని రోజులు జైలులో ఉంటుందా. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ వీపు చింతపండు అవుతుంది. త్వరలోనే అన్ని నియోజక వర్గాల్లో శిక్షణ తరగతులు పెడతాం. కేసీఆర్ పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్ట్‌ను రేవంత్ తానే పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ఈ స్టంట్లతో ప్రజలను మోసం చేయలేరు' అని కేటీఆర్ అన్నారు.

# స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

**- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 15** :తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్స్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది. దీని ఏర్పాటు కోసం ఆగస్టు ఒకటో తేదీన రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట బేగరికంచెలో సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమై స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి ఛైర్ పర్సన్ గా కొనసాగాలను కోరారు. ఈ విషయాన్ని విదేశీ పర్యటనలో న్యూయార్క్ లోని ఎన్నారైలతో భేటీలో భాగంగా.. కొత్త స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్ గా ఉండటానికి ఆనంద్ మహీంద్ర సానుకూలంగా స్పందించారని, కొద్ది రోజుల్లో ఆయన స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఛైర్ పర్సన్ గా ఆయన పేరును ఖరారు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## అనాధ పిల్లలకు గొడుగులు పండ్లు పంపిణీ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), ఆగస్టు15:** గణతంత్ర స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మల్లికాంబ మనోవికాస కేంద్రం హన్మకొండ లో సంతోష్ రాజ్ ఆధ్వర్యంలో41 అనాధ పిల్లలకు గొడుగులు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి దాత అనాధ పిల్లలకు వాళ్ళ అవసరం నిమిత్తం సహాయ సహకారాలు చేయాలని కోరడం జరిగింది కార్యక్రమంలో తూర్పాటి నాగరాజు,చిల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. భారత్ ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలన్నారు. తయారీ రంగంలో గ్లోబల్ హబ్ గా భారత్ ను మార్చాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ప్రధాని నరేంద్ర మోడీ ఎగురవేశారు. రక్షక దళాల గౌరవ వందనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ స్వీకరించారు. అనంతరం మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని తెలిపారు. మరో పది కోట్ల మంది మహిళలు కొత్తగా స్వయం సహాయక సంఘాల్లో చేరుస్తామని హామీ ఇచ్చారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలని ఆకాంక్షించారు.అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, అంతరిక్ష రంగంలో వందలకొద్దీ స్టార్టప్ లు వచ్చాయని, ప్రైవేటు ఉప గ్రహాలు, రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు. మౌలిక సదుపాయాల్లో పెను మార్పులు తీసుకొచ్చామని, దేశ హితానికే తొలి ప్రాధాన్యత ఇస్తామని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని కోరారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరం ఉందని, న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరం ఉందని తెలియజేశారు. దళితు లు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ పర్ లోకల్ అనే నినాదంతో ఆర్థిక వ్యవస్థలో పెను మార్పు తీసుకో స్తామని మోడీ తెలియజేశారు. సర్జికల్ స్ట్రైక్స్ ను దేశం ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని గుర్తు చేశారు. అభివృద్ధిని బ్లూప్రింట్ గా సంస్కరణలు తీసుకొస్తున్నామని చెప్పారు.

# ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి చూపాం

- హరీష్ రావు...రాజీనామా చేసి నీ ధైర్యం చూపాలి
- లేదా అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలి
- వైరా సభలో సిఎం రేవంత్ రెడ్డి సవాల్
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం మా నైజం
- వైరాలో చివరి విడత రుణమాఫీకి శ్రీకారం
- మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ



**తొలి అక్షరం/ఖమ్మం,ఆగస్టు 15:** రుణమాఫీ చేయలేరని.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేసిన హరీశ్‌రావు వెంటనే రాజీనామా చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీ అమలు చేశాం.. హరీశ్‌రావు రాజీనామా చేయాలి లేదంటే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. లేదా అమర వీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలి. తాను విసిరిన సవాల్‌ను వెనక్కి తీసుకుంటున్నట్టు హరీశ్‌రావు చెప్పాలఅని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూడో విడత రైతు రుణమాఫీ సందర్భంగా.. 'సాగుకు జీవం.. రైతుకు ఊతం' పేరుతో ఖమ్మం జిల్లా వైరాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని.. చీము, నెత్తురు ఉంటే హరీష్ రాజీనామా ఖమ్మం జిల్లా వైరా బహిరంగసభలో ఛాలెంజ్ చేశారు. రాజీనామా చేస్తే సరే.. లేకుంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. అంతేకాదు.. ' హరీష్‌రావు రాజీనామా చెయ్యి.. మళ్లీ ఎలా గెలుస్తావో చూస్తా. సిద్దిపేటలో హరీష్‌ను ఓడించే బాధ్యత నాది. బీఆర్ఎస్ పార్టీ బతుకు బస్టాండ్ అయ్యింది. బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలుపుతాం' అని ఈ సభావేదికగా రేవంత్ మరో ఛాలెంజ్ చేశారు. తెలంగాణలో మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల అయ్యాయి. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా రుణమాఫీ చేసినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోపే రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నామని గర్వంగా చెబుతున్నానన్నారు. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా.. ఈ మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానుంది. శుక్రవారం నాడు రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమ కానుంది. ఇప్పటికే 2 విడతల్లో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ కాగా.. 2 విడతల్లో రూ.12 వేల కోట్లు రుణమాఫీ చేసింది రేవంత్ సర్కార్. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా అని ధీమాగా చెప్పారు సీఎం. దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ మాట ఇచ్చారని.. రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేస్తున్నామని సభావేదికగా రేవంత్ ప్రకటించారు. బ్యాంకుల నుంచి రైతులకు విముక్తి కలిగించాం. రైతులు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేలా చేశాం. ఎంతమంది అడ్డుపడినా రుణమాఫీ అమలు చేశాం. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా బీఆర్ఎస్ బుద్ధి మారలేదు. ప్రజలే తప్పు చేశారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నాడు' అని రేవంత్ కన్నెర్రజేశారు. వరంగల్ వేదికగా తెలంగాణ రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేశాం. లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రైతురుణాలను మాఫీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటికే లక్షన్నర లోపు రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం ఇవాళ రెండు లక్షల వరకు మాఫీ చేసింది. రైతుల ఖతాల్లో 18 వేల కోట్లు డబ్బులు జమ చేసింది. ఖమ్మం జిల్లా వైరాలో బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బటన్ నొక్కి నిధులను విడుదల చేశారు.. ఆ వెంటనే రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. జూలై 18న రుణమాఫీ ప్రారంభం కాగా మొదటి విడతలో 11లక్షల 34 వేల 412 మంది రైతుల ఖాతాల్లో 6 వేల కోట్లు రుణమాఫీ చేశారు. రెండో విడతలో 6లక్షల40 వేల 823 మంది రైతుల ఖాతాల్లో 6 వేల 90 కోట్లు జమ అయ్యాయి. మొత్తం రెండు విడతల్లో కలిసి 17లక్షల 75 వేల235 మంది రైతులకు లబ్ధి చేకూరింది. రెండు విడతల్లో కలిసి మొత్తం 12 వేల 224 కోట్లు జమ చేశారు. ఇవాళ మూడో విడత లక్షన్నర నుంచి రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేశారు. మూడు విడుతల్లో కలిసి 31 వేల కోట్లు రుణమాఫీ చేసింది.

ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. ఇచ్చినమాట నిలబెట్టు కున్నామని అన్నారు. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా. ఖమ్మం జిల్లా రైతాంగానికి అండగా నిలిచేందుకే ఈ ప్రాంతానికి వచ్చా. 2026 పంద్రాగస్టు లోపు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఖమ్మం జిల్లాలోని 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రెండు పడక గదుల ఇళ్ల పేరిట కేసీఆర్ మోసం చేశారు. మేం నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా 4.5లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం. ఆరు గ్యారంటీల అమలుకు నిరంతరం కష్టపడుతున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సాధ్యం కాదన్న 2లక్షల రుణమాఫీ చేసిచూపించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రోజు చరిత్రలో లిఖించదగిన రోజు అన్నారు. దేశ చరిత్రలో తొలిసారి రూ.2లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఛాలెంజ్ చేసి ఆగస్టు 15నాటికి రుణమాఫీ చేస్తామని చెప్పాం... చేసి చూపించామన్నారు. గత సర్కార్ నాలుగు దఫాలుగా ఇచ్చిన రుణమాఫీ వడ్డీలకే సరిపోలేదన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. పదేళ్లలో బీఆర్ ఎస్ సర్కార్ లక్ష రుణమాఫీ కూడా చేయలేదన్నారు. పదేళ్లలో వేలకోట్లు ఖర్చు చేసి సీతారామ ప్రాజెక్టు కట్టారు.. ఒక్క ఎకరాకు కూడా నీళ్లివ్వలేదని విమర్శించారు. రూ. 30వేల కోట్లతో పూర్తి చేయాల్సిన కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను రూ లక్షా 30వేల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. కమిషన్లకోసమే ఇందిర, రాజీవ్ ప్రాజెక్టులను రీడిజైన్ చేశారని భట్టి చెప్పారు.

# స్వాతంత్ర్య పోరాటంలో మహానుభావుల సేవలు చిరస్మరణీయం

**- స్వాతంత్ర్య పోరాట వీరుల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్ళలి - దేశం అభివృద్ధి చెందటానికి యవత కీలక పాత్ర పోషిస్తుంది**

**- నేషనల్ బేడ(బుడగ)జంగం పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు15:** స్వాతంత్ర్య పోరాటంలో మహానుభావుల సేవలు చిరస్మరణీయం అని నేషనల్ బేడ(బుడగ)జంగం పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు అన్నారు.గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంద్భంగా జాతీయ జెండాని ఎన్ బిబిజెర్ఫ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు ఆవిష్కరించారు.అనంతం ఆయన మాట్లాడుతూ... ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని అన్నారు.దేశంలో దళితవర్గం పట్ల సామాజిక వివక్ష,అణచివేత నేటికీ కొనసాగుతున్నదనీ అవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా దళితవాడలు వెనుకబాటుతనానికి చిరునామాలుగానే మిగిలిపోయాయనీ అన్నారు.అణగారిన దళితజాతి సమగ్ర అభ్యున్నతే ధ్యేయంగా దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.భారతదేశం అభివృద్ధి చెందటానికి యవత కీలక పాత్ర పోషిస్తుందనీ తెలిపారు.యువత చెడుదారి పట్టకుండా తల్లిదండ్రులు కృషి చేయాలని పిలుపనిచ్చారు. యూత్ పాపులేషన్‌లో ప్రపంచంలోనే మన దేశం నెంబర్ వన్ స్థానంలో ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం కార్యకర్తలు నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య, నేషనల్ జనరల్ సెక్రెటరీ పత్తి లక్ష్మణ్, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు అల్లం అర్జున్ రాజు, నేషనల్ సలహాదారుడు పేర్ల సమ్మయ్య, మహబూబాద్ జిల్లా సలహాదారుడులు పేర్ల ఆంజనేయులు, పేర్ల శ్రీనాథ్, తెలంగాణ స్టేట్ యూత్ అధ్యక్షుడు పస్తం లక్ష్మణ్, తొర్రూర్ ప్రచార కన్వీనర్ తూర్పాటి సాంబశివ, తొర్రూర్ డివిజన్ కమిటీ నెంబర్ నర్కుటి మద్దయ్య, తొర్రూర్ మండల కమిటీ నెంబర్ నర్కుటి వెంకన్న, తెలంగాణ స్టేట్ సహ కార్యదర్శి నిడిగొండ సుబ్రహ్మణ్యం, నేషనల్ కన్వీనర్ పేర్ల ముత్తయ్య, తొర్రూర్ చైల్డ్ ప్రొడక్షన్ అధ్యక్షుడు అల్లం శీను, తొర్రూర్ డివిజన్ సలహాదారుడు తూర్పాటి కామరాజు, మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా కృష్ణమూర్తి,తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి పేర్ల వీరస్వామి, తొర్రూర్ జంగాల బజార్ కన్వీనర్ పత్తి వెంకన్న, తొర్రూర్ 7 వర్డు కన్వీనర్ అల్ల వెంకన్న, పూణే జిల్లా యూత్ అధ్యక్షుడు టేకు సమ్మయ్య, తొర్రూర్ డివిజన్ యూత్ కన్వీనర్ నర్కుటి అబ్బస్వామి,మహబూబాద్ జిల్లా సహ కార్యదర్శి భూతం సైదులు, తూర్పాటి వెంకన్న, మహబూబాద్ జిల్లా సెక్రెటరీ సిరిగిరి లక్ష్మణ్, పేర్ల హుస్సేన్, తొర్రూర్ మండల కమిటీ సహ కార్యదర్శి పస్తం ఉప్పలయ్య, సిహెచ్ సహదేవరాజు,తొలి అక్షరం తెలుగు దినపత్రిక రాష్ట్ర బ్యూరో పస్తం సాంబ,తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వేషధారణలో అనపర్తి శ్రీ హర్ష



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్ట్15:** దంతాలపల్లి మండలంలోని సేంట్ మేరీ పాఠశాలలో నాలుగోవ తరగతి చదువుతున్న అనపర్తి శ్రీ హర్ష ఇవ్వాళా స్వాతంత్ర దినోత్సవ సందర్బంగా సేంట్ మేరీ స్కూల్ యాజమాన్యం భగత్ సింగ్ వేషధారణ వేయించడం జరిగింది.దీనికి వారికి చాలా గర్వాంగా ఉందని వారి తల్లి తండ్రులు చెప్పుకొచ్చారు.ఎందుకంటే స్వాతంత్ర సమరయోధుడు,ప్రక్యాత ఉద్యమాకారుడు, వేషంలో వారి కుమారుడు కనిపించడం చాలా గర్వాంగా వుంది అని,స్కూల్ యాజమాన్యంకు వారి తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలియచేశారు.

# పొంగులేటి చేతుల మీదుగా అచ్చివ్మెంట్ సర్టిఫికెట్ అందుకున్న విద్యార్థి ఈశ్వర్



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్ట్15:**తెలంగాణ స్టేట్ ఇన్నోవాషన్ సెల్ ప్రతి సంవత్సరం నిర్వహించే ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం లో జడ్పీహెచ్ఎస్ దంతలపల్లి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఈ.ఈశ్వర్ గైడ్ టీచర్ వేణుగోపాల్ సహాయం తో తయారుచేసిన సీడ్ సౌయింగ్ డివైస్ (విత్తనాలు వేసే పరికరం) జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనపరచినందుకు సమాచార,ప్రజా సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా అచ్చివ్మెంట్ సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది.విద్యార్థి ఈశ్వర్ ని గైడ్ టీచర్ వేణుగోపాల్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వేణుమాధవ రెడ్డి, ఇంచార్జి శ్రీదేవి,స్టాఫ్ సెక్రటరీ సురేందర్ గుప్తా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందిచారు.


# పుట్టినరోజు నాడే ఉత్తమ తహసిల్దార్ అవార్డు



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు15:** దంతాలపల్లి మండలం లోని తాహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి తెల్ల శ్రీనివాసరావు స్వాతంత్ర దినోత్సవం న తమ కార్యాలయం ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.అలాగే గ్రామ పంచాయతీ లో కూడా జాతీయ జెండాను ఆవిషరించారు.అలాగే ఆయనకు ఉత్తమ తాసిల్దారుగా అవార్డు రావడం,అదే రోజు ఆయన పుట్టినరోజు కావడం కూడా సంతోషాన్ని కలిగించిన విషయం.తన సంతోషాన్ని కేక్ కట్ చేసి కార్యాలయ సిబ్బందితో, విలేకరుల తో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటి శ్రీలత,ఆర్ఐ నజీముద్దీన్, ఎంపిఓ అప్సరపాషా,పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిహెచ్ఎస్ ముప్పారం కలాన్ పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్ట్15:** దంతాలపల్లి మండలం లోని జడ్పిహెచ్ఎస్ ముప్పారం కలాన్ పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీదేవి మేడం,ఉపాధ్యాయ బృందం,పురప్రముఖులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.పాఠశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా దేశ నాయకుల వేషధారణ,విద్యార్థుల ఉపన్యాసాలు మరియు దేశభక్తి నృత్యాలు చేయడం జరిగింది. హెడ్మాస్టర్ శ్రీదేవి మాట్లాడుతూ...దేశ స్వాతంత్రం కొరకు పోరాడిన వీరుల త్యాగాలను గుర్తు చేశారు.పిల్లలు దేశభక్తిని పెంపొందించుకోవాలని,విద్యార్థులు బాగా చదివి ఉత్తమ పౌరులుగా తయారు కావాలని చెప్పడం జరిగింది.అదే విధంగా



ప్రతి సంవత్సరము పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ఇంజమూరి రేణుక కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.గత సంవత్సరము 10వ తరగతి ప్రథమ,ద్వితీయ, తృతీయ శ్రేణిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎన్ఆర్ఐ ఇంజమూరి రేణుక రూ.10వేల రూపాయలు మరియు పెద్ద ముప్పారం టీచర్స్ అసోసియేషన్ 6వేల రూపాయలు,వారి ఆధ్వర్యంలో పిల్లలకి సన్మానము క్యాష్ ప్రైస్ అందించడం జరిగింది. ప్రథమ బహుమతి ఊడుగుల.వైష్ణవి 8వేల రూపాయలు,రెండో బహుమతి కొమ్మనబోయిన శిరీష రూపాయలు 5 వేల మూడవ బహుమతి. 3 వేల రూపాయలు మూడవ బహుమతిగా ఎస్. సౌమ్య,బి.అనిల్,యు.స్వాతి, సిహెచ్.సాయి లకు ఇవ్వడం జరిగింది.ఇదే విధంగా ప్రతి సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలియజేశారు.వారికి పాఠశాల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.జడ్పిహెచ్ఎస్ ముప్పారం కలాన్ ప్రధానోపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ఉపాధ్యాయ బృందం.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు15:** బీజేపీ తొర్రూర్ అర్బన్ రూరల్ శాఖ అలిసేరి రవిబాబు ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ మానుకోట జిల్లా కార్యదర్శి,తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొలుపుల శంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ సంద్రభంగా శంకర్ మాట్లాడుతూ....అందరికి 78వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఎందరో త్యాగమూర్తుల ప్రాణ త్యాగాలతో 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు.నేడు 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉన్నదని అన్నారు.రూరల్ అధ్యక్షులు కస్తూరి పులేందర్ మాట్లాడుతూ...సర్దార్ వల్లభాయ్ పటేల్,భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్,చంద్రశేఖర్ ఆజాద్,ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి స్వతంత్ర సమరయోదుల ఆత్మ బలిదానాల ఫలితమే మనకు స్వాతంత్రం సిద్ధించిందనిఅన్నారు.ఆ మహనీయులను ప్రతి ఒక్కరం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవలన్నారు. మన దేశాన్ని మరింత ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మండల నాయకులు కొండ యకన్న,జలగం రవీందర్,కిన్నెర యాదగిరి, చలువాది సత్యనారాయణ,తూర్పాటి సారయ్య మెండీస్,సర్వీ వెంకటేష్,సాయి,రామూర్తి,దారం కుమారస్వామి,నవీన,చీకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# రైతులు మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలి: ఏఈ పాండు నాయక్

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగష్టు15:**నర్సింహులపేట మండల కేంద్రం లో సిఎండి ఆదేశాల మేరకు గురువారం విద్యుత్ శాఖ ఏఈ పాండు ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బర్పటి కుంట క్రింద వున్న ఎల్టి లైను ఒరిగిన స్థంబాలను సరిచేసి వాలిన తీగలను గట్టిగా లాగడం జరిగింది.ఈ




సందర్భంగా విద్యుత్ శాఖ ఏ ఈ రమావత్ పాండు మాట్లాడుతూ..రైతులందరూ విద్యుత్ మోటార్లకు ఆటో స్టాటర్లు తీసి కెపాసిటర్లు అమర్చుకోవాలని అన్నారు.విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మోటర్లు కాలిపోకుండా ఉండేందుకు మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని,విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు స్టార్టర్లకు ప్లాస్టిక్ డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ పాండు తో పాటు లైన్ ఇన్స్పెక్టర్ కిషన్ నాయక్, లైన్మెన్ మంగీలాల్, జె ఎల్ ఎం సుధాకర్, అశోక్, కట్టర్ నకిరేకంటి ఉప్పలయ్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు

## - విద్యార్థులకు నగదు సిల్వర్ మెడల్స్ పురస్కారాల అందజేత



**తొలి అక్షరం/పాపన్న పేట,ఆగస్టు15:** పాపన్నపేట మండల కేంద్రమైన పొడిచ్చన్ పల్లి హైస్కూల్లో ఘనంగా స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం పదవ తరగతి లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నగదు మరియు సిల్వర్ మెడల్స్ అందజేశారు..అత్యుత్తమ మార్కులతో ప్రతిభ కనపరిచిన ఎండీ యూనుస్ కు మొదటి బహుమతి గా 5000 రూపాయలు ,ద్వితీయ బహుమతి గా వరుణ్ కు 3000 రూపాయలు పూర్వ విద్యార్థులయిన ఎస్.మల్లిఖార్జున్ రెడ్డి, జె. నారాయణరెడ్డి, టి. రవితేజ గౌడ్ అందజేశారు. అదే విదంగా పూర్వ విద్యార్థులు ఎం. రాజేందర్, గోవర్ధన్ మిత్రులు కూడ యూనుస్, వరుణ్ కుటుంబాలకు సిల్వర్ మెడల్స్ అందించారు. విద్యార్థులకు సంతోష్ రెడ్డి బిస్కెట్ ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎ.ప్రతాపరెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ప్రవీణ,సభ్యులు,ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్, కె.కిషన్, పి.భద్రయ్య, జి.భవానీప్రసాద్, శివ శంకర్ డి.గన్ను,సుబ్బరావు,చంద్రకాంత్,డాక్టర్ బి. దేవయ్య శశికళ,పిఈటీ మహిపాల్,పాషా గ్రామ అధికారులు పెద్దలు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బీరోలు గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు15:**తిరుమలాయపాలెం మండల పరిధిలోని బీరోలు గ్రామంలో ముత్యాలమ్మ బోనాలు శోభాయం మనంగా ఘనంగా నిర్వహించడం జరిగింది.శివాలు ఊగే శివసత్తులు గ్రామ ప్రజలంత బోనాల పండుగను సాంప్రదాయాలతో భక్తిశ్రద్ధలతో నాటు కోళ్లతో, ముత్యాలమ్మ తల్లిని కోలుసుకోవడం జరిగింది. సంవత్సరానికి ఒకసారి శ్రావణమాసంలో వచ్చే బోనాల పండుగను తెలంగాణలోని ప్రతి గ్రామీణ ప్రాంతాలలో ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.అనాదిగా తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే విధంగా ఈ సంవత్సరం కూడా అదే విధంగా శివశక్తితో బోనాలతో పోతురాజులతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీరోలు గ్రామ ప్రజలు శివసత్తులు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు కొప్పులచెన్న కృష్ణారెడ్డి గుండ రఘురాం రెడ్డి పానుగంటి శ్రీనివాస్ రెడ్డి మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి అలాగే వంచర్ల సత్యనారాయణ రెడ్డి కోటా అశోక్ రెడ్డి కొత్తపల్లి సత్తిరెడ్డి మట్టపల్లి చంద్రారెడ్డి శోభాయమనంగా గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో చాలా ఘనంగా బోనాల పండుగ నిర్వహించడం జరిగింది.



# ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్న పెద్దవంగర మండల ఎంపీడీఓ వేణుమాధవ్

## - అవార్డు అందిస్తున్న ప్రభుత్వ వీఫ్ రామ చంద్రు నాయక్

**తొలి అక్షరం/పెద్దవంగర,ఆగస్టు15:** మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం లొ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొని ప్రజలకు ప్రజా ప్రతినిధులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉత్తమ సేవా ప్రశంస పత్రాన్ని కలెక్టర్ అద్వైత్ సింగ్ చేతుల మీదుగా ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు ప్రతినిత్యం వందలాదిమంది మండల ప్రజల కార్యాలయంలో సమస్యలపై ప్రజలు వస్తుంటే ప్రతి ఒక్కరు ఓపికతో సమస్యలను పరిష్కరించి ఎంతోమంది మండల ప్రజలను మనలను పొందారు అత్యుత్తమైన సేవ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు ఎంపీడీఓ వేణుమాధవ్ వృత్తి రీత్యా సేవా నైపుణ్యాన్ని అందించి,ఉత్తమ ఎంపిడిఓగా అవార్డు గ్రహించి,మండల కేంద్రానికి గౌరవము దక్కించిన ఎంపీడీఓ మనస్ఫూర్తిగా మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియచేసారు.ఇలాగే మంచి పేరు తెచ్చుకుని మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి మండలాన్ని ముందువరుసలో ఉంచాలని మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు కోరుకుంటున్నారు.



## ఫీజర్ బాక్స్‌ని గ్రామ పంచాయతీకి అందజేసిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు




**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు15:** దంతాలపల్లి మండలంలోని దాట్ల గ్రామం లో స్వాతంత్రం దినోత్సవ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ దాట్ల వారు 80 వేల విలువగల ఫీజర్ బాక్స్ ని గ్రామ పంచాయతీకి అందజేశారు. నిత్యం వేరే ఊరి నుండి తీసుకురావడం ఇబ్బందుల ద్రుష్ట వారు అంద జేయండతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ కృష్ణయ్య, కార్యదర్శి భూ లక్ష్మి,ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు కృష్ణ మోహన్ రాజు,సభ్యులు,గనగాని రమేష్,సుంకరి భాస్కర్,శాడ వెంకన్న,శేరు సురేష్,ఉల్లి సతీష్,కీర్తి అమరేందర్,చిత్తలూరి నవీన్,పంజా నరేష్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు15:** దంతాలపల్లి పట్టణ కేంద్రంలోని బేడ(బుడగ)జంగాల కాలనీలో గురువారం నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం దంతాలపల్లి గ్రామ అధ్యక్షుడు అల్లం రామనర్సయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వతంత్రం సమరయోధుల పోరాట స్ఫూర్తిని వారి ఆశయాలను వీటి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం కార్యకర్తలు ఉపాధ్యక్షులు చార్ల లక్ష్మణ్,మహబూబాద్ యూత్ అధ్యక్షుడు అల్లం చంద్రశేఖర్,తూర్పాటి ఎర్రగట్టు, భూతం నరసింహ,తూర్పాటి మల్లికార్జున్,ఎన్ మంగయ్య,కే.సాయి కృష్ణ,బి.ఏడుకొండలు,టి. సారయ్య,అల్లం ఉదయ్,టి.ప్రసాద్,పి.భీమరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు నాడే ఉత్తమ తహసిల్దార్ అవార్డు



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు15:** దంతాలపల్లి మండలం లోని తాహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి తెల్ల శ్రీనివాసరావు స్వాతంత్ర దినోత్సవం న తమ కార్యాలయం ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అలాగే గ్రామ పంచాయతీ లో కూడా జాతీయ జెండాను ఆవిషరించారు. అలాగే ఆయనకు ఉత్తమ తాసిల్దారుగా అవార్డు రావడం,అదే రోజు ఆయన పుట్టినరోజు కావడం కూడా సంతోషాన్ని కలిగించిన విషయం. తన సంతోషాన్ని కేక్ కట్ చేసి కార్యాలయ సిబ్బందితో, విలేకరుల తో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటి శ్రీలత,ఆర్ఐ నజీముద్దీన్, ఎంపిఓ అప్సరపాషా,పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన తాహసిల్దార్ నాగరాజు

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు15:** 78 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, మహబూబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న నరసింహుల పేట తహసిల్దార్ చప్పిడి నాగరాజు అందుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం తాసిల్దార్ కు వివిధ పార్టీ నాయకులు మండల ప్రజలు తాహసిల్దార్ కార్యాలయం సిబ్బంది అధికారులు తాహసిల్దార్ నాగరాజుకు ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు








**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు15:** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పోలీస్ కార్యాలయం స్థానిక ఎస్సై ఎం సురేష్ తాసిల్దార్ కార్యాలయంలో నాగరాజు ఎంపీడీవో కార్యాలయంలో మాధవి,రైతు వేదికలో ఏఈఓ రామకృష్ణ కొమ్ములంచ సబ్ స్టేషన్ లో విద్యుత్తు అధికారి ఏఈ పాండు,పిఎస్సి చైర్మన్,సంపేట రామ్ గౌడ్,మోడల్ స్కూల్లో ఆనందబాబు,గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీ ఓ కిన్నెర యాకయ్య,మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రమేష్,రైతు చేనులో రైతు మంద సత్యం, వెలుగు కార్యాలయంలో ఏపిఎం వీరయ్య, వివిధ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు. స్పెషల్ అధికారులు పలు గ్రామాలలో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,జాతీయ జెండాను ఘనంగా ఎగరవేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ నాగరాజు స్థానిక ఎస్సై ఎం సురేష్ వారు మాట్లాడుతూ..ప్రజా ప్రతినిధులకు మండలప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి, మనకు సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 77 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహానీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బానిస సంకెళ్ళు తెంచుకొని సాధించుకున్న ఈ స్వాతంత్ర్య భారతాన్ని, రాజ్యాంగాన్ని కొన్ని శక్తులు విచ్చిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, వారి నుండి మన దేశాన్ని కాపాడాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, పోలీసులుగా మన పాత్ర చాలా కీలకం అన్నారు అనంతరం పలు పాఠశాల విద్యార్థులు కు స్థానిక ఎస్సై తాసిల్దార్ పిల్లలకు బుక్స్ పెన్నులు అందజేశారు అలాగే పిల్లలకు స్వీట్లు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ లు రమేష్ బాబు,మిరియాల వెంకన్న,కాంగ్రెస్ కార్యకర్తలు వేముల విజయ్,వేముల రామ్ రెడ్డి,టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కే జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ భౌతిక కాయానికి కాంగ్రెస్ నేతల ఘననివాళులు



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు15:** నెల్లికుదురు మండల కేంద్రము నాకు చెందిన వెటర్నర్ అసిస్టెంట్ గద్దల మైసయ్య తల్లి గద్దల ఎల్లమ్మ భౌతిక కాయాన్ని కాంగ్రెసు నేతలు సందర్శించి నివాళులర్పించారు. గురువారం అనారోగ్యంతోఎల్లమ్మ మరణించగా భౌతికాయానికి నెల్లికుదురు మాజీ జడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రత్నపురం యాకయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి వెంకన్న పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం అరుణ్ కుమార్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ జిల్లా యూత్ నాయకులు మద్ది రాజేష్ మాజీ ఎంపీటీసీ గుగులోతు నరేష్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఆకుల నాగన్న మండల ఓబీసీ అధ్యక్షులు ఆకుల నరసయ్య యాదవ్ గ్రామ ఉపాధ్యక్షులు ఆకుల కొమురెల్లి మైనార్టీ గ్రామ అధ్యక్షులు ఎస్.కె అజ్గర్ అలీ సట్ల యాకయ్య మాజీ వార్డు సభ్యులు పులి శ్రీనివాస్ హెచ్ రంగస్వామి డాక్టర్ వెంకటేశ్వర్లు సలుగు హనుమంతు బరిగెల సమ్మయ్య బత్తిని మల్లయ్య సలుగు వీరేషు బూర్గుల రజిని ఎండి అమీర్ ఖాన్ శ్రీకాంత్ బొంబాయి యాకన్న దైద నరేందర్ పాల్గొని ఘన నివాళులర్పించారు.

## అత్యుత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్న తహసిల్దార్ పి వి.రామకృష్ణ



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు15:** తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ పివి. రామకృష్ణ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఖమ్మం లో పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఉత్తమ సేవ ప్రశంసాపత్రాని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సుమారు 7 నెలల కాలంలో ఆయన ఎన్నో ఉత్తమ సేవలందించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎంతో పకడ్బందీగా విధులు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులను 85 శాతం ఓటింగ్ కి హాజరయ్యే విధంగా కృషి చేశారు. ప్రతినిత్యం వందలాదిమంది మండల ప్రజలు తాహసిల్దార్ కార్యాలయంలో సమస్యలపై ప్రజలు వస్తుంటే ప్రతి ఒక్కరికి ఓపికతో సహనంతో సమస్యలను పరిష్కరించి ఎంతో మంది మండల ప్రజల మన్ననలు పొందారు అత్యుత్తమసేవ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. దీనికి సంబంధిత జిల్లా అధికారులు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది సహకరించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, ఆగస్టు15:** తొర్రూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 78 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షులు హనుమాన్ల తిరుపతి రెడ్డి సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి విజయపాల్ రెడ్డి ఈ సందర్భంగా హనుమండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్ పెదగాని సోమయ్య కాదండి అచ్చిరెడ్డి గుండాల నరసయ్య మెరుగు మల్లేశం బొమ్మరబోయిన వెంకన్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు15:** మండల వ్యాప్తంగా ప్రజలు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ సంస్థల్లో మువ్వెనలజెండా రెపరెపలాడింది మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో చిర్ర రమేష్ బాబు ఎంపీడీవో కార్యాలయంలో బాలరాజు తహసిల్దార్ కార్యాలయంలో కోడిచింతల రాజు వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి నెలకుర్తి రవీందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ నందనాదేవి మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ రాము పి ఎ సి ఎస్ క్యాష్ కౌంటర్ నెల్లికుదురు కార్యాలయంలో అధ్యక్షులు లక్ష్మిచంద్ర శేఖర్ రెడ్డి పి ఎ సి ఎస్ శ్రీ రామగిరి లో అధ్యక్షులు గుండా వెంకన్న, జెండా ఆవిష్కరణ గావించగా, గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు , మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగరవేసి, ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. మిఠాయిలను పంపిణీ చేసుకుని సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రము లోని పార్టీ ఆద్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు గొల్ల పల్లి ప్రభాకర్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేయగా ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి నెల్లికుదురు పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురపు యాకయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్,జిల్లా యువజన కాంగ్రెస్ నేత వరిపల్లి పూర్ణ చందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు జెల్ల సోమయ్య నాయకులు కావాటి వెంకన్న చట్ల యాకయ్య వరిపల్లి మల్లయ్య వీరభద్రమ్ పయ్యావుల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు15:** మండల వ్యాప్తంగా ప్రజలు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ సంస్థల్లో మువ్వెనలజెండా రెపరెపలాడింది మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై కూచిపూడి జగదీష్ ఎంపీడీవో కార్యాలయంలో షేక్ సిలార్. డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావు వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి సీతారామరెడ్డి సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ సూర్యకుమారి తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి కృపా ఉషశ్రీ మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ బోడ శ్రీనివాస్ ప్రభుత్వ మండలంలోని అన్ని పాఠశాలల్లో నీ ప్రధానోపాధ్యాయులు,కస్తూర్బా గాంధీ పాఠశాల హెచ్ఎం రమా కుమారి,గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు ,మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగరవేసి,ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. మిఠాయిలను పంపిణీ చేసుకుని సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు మండల రెవెన్యూ ఆఫీసర్లు వీరయ్య లహరి,ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ శారద సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,వివిధ కార్యాలయాల సిబ్బంది,ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు యువజన సంఘాల ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.












# శ్రీరామగిరి కుర్రాడు నావికా దళంలో చేరాడు

**- కేశవ శ్రీని అభినందించిన వివేకానంద సాంస్కృతిక సమితి, గ్రామస్తులు**

తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు15: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన గొల్లపల్లి శ్రీనివాస్, శోభ దంపతుల కుమారుడు కేశవ శ్రీ నావికాదళంలో చేరాడు. ఈ సందర్భంగా వివేకానంద సాంస్కృతిక సమితి, గ్రామస్తులు సంయుక్తంగా సన్మానం సన్మానించి అభినందించారు. వివరాల్లోకి వెళ్తే ..శ్రీరామగిరికి చెందిన కేశవశ్రీ భారతీయ నావికా దళములో లో సెలెక్ట్ అయి ఉద్యోగరీత్యా అండమాన్ దీవులకు వెళుతున్న నందున గొల్లపెల్లి కేశవశ్రీ ని 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి, అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి భారత జాతీయ జెండాను ప్రతిష్టించిన అండమాన్కు ఉద్యోగరీత్యా



పోవడం నీకు దక్కిన గొప్ప గౌరవం గానే కాక శ్రీరామగిరి గ్రామానికి కూడా గొప్ప గౌరవంగా భావిస్తున్నామన్నారు. పుత్రుడు పుట్టగానే కాక ఆ పుత్రుడు పగురిలో గౌరవించబడినప్పుడే తల్లిదండ్రులకు సంతోషం అని తల్లిదండ్రులను అభినందించాడు సంస్థ అధ్యక్షులు వినోద్ రెడ్డి. వైమానిక దళం వారెంట్ ఆఫీసర్ గా పని చేస్తున్న పోరండ్ల శ్రీనివాస్ ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీరామగిరి గ్రామానికి గొప్ప పేరు తీసుకురావాలని ఆశీర్వదించి అభినంది ంచారు. సమితి వ్యవస్థాపక సభ్యులు విశ్రాంత బ్యాంక్ మేనేజర్ పోరండ్ల సోమయ్య కేశవశ్రీని శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేస్తూ మన గ్రామం నుంచి మొట్టమొదటిసారిగా నావికా దళములో చేరినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సంస్థ కోశాధికారి రామగిరి ఉప్పలయ్య,కార్యవర్గ సభ్యులు జి నరేష్, ప్రభాకర్,సామల నరసయ్య,మద్దెల నర్సయ్య,జె రాములు, ఇటికాల రవి, గుట్టయ్య, కొమరుమల్లు, కారెమ్ వెంకన్న,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపే ప్రయత్నం

**- ముగ్గురు మంత్రుల నేతృత్వంలో జిల్లాకు అభివృద్ధి ఫలాలు - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బేబి స్వర్ణకుమారి, దయాకర్ రెడ్డి**

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)ఆగస్టు15: కాంగ్రెస్ హయంలో భారతదేశంలోని తెలంగాణను అగ్రామిగా నిలిపే ప్రయత్నం జరుగుతోందని, ముగ్గురు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో జిల్లాకు అభివృద్ధి ఫలాలు దక్కుతున్నాయని ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర్య



దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని స్వాతంత్ర్యం అనంతరం మనదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధిని సాధించి అగ్రదేశాల స్థాయిన నిలిచిందన్నారు. రెవెన్యూ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన సొంత నియోజకవర్గాన్ని అభివృద్ధిలో కొత్తపుంతలు తొక్కుతోందని అన్నారు.

# ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

**- సీతారామ"పై బీఆర్ఎస్ వి పచ్చి అబద్ధాలు**
**- ముగ్గురు మంత్రుల నేతృత్వంలో విస్తృత అభివృద్ధి**
**- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**
**- కూసుమంచిలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణ**

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)ఆగస్టు15: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ఆరు గ్యారెంటీలను ఆచరణలో పెట్టామని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీని ముఖ్యమంత్రి వైరాలో ప్రారంభిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రుణమాఫీని అసలు పట్టించుకోనే లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ ఏడు



నెలల కాలంలోనే ఎంతో చేసిందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యమని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ 80 శాతం వారే పూర్తి చేసినట్లుగా చెబుతున్నారని, అవన్నీ పచ్చి అబద్దాలని ఎంపీ రఘురాం రెడ్డి విమర్శించారు. రూ.19వేల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ పాలనలో చేపడితే వారు ఖర్చుపెట్టింది కేవలం రూ.7వేల కోట్లేనని, ఆ తర్వాత నిధులను కేటాయించి పనులు పూర్తిచేయిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. బీఆర్ ఎస్ పాలనలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉంటుందో, కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కాంగ్రెస్ పై నమ్మకంతో ప్రజలు పట్టం కట్టారని, బీఆర్ఎస్ వారు కాస్త ఓపిక పట్టి తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూడాలని సూచించారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రివర్యులు ఉభయ జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, శ్రీనివాస్ నాయక్, కొప్పుల అశోక్, నాయకులు శ్రీనివాసరెడ్డి, హాఫీజుద్దీన్, కొడాలి గోవిందరావు, జొన్నలగడ్డ రవి, కొప్పుల చంద్రశేఖర్, బజ్జూరి వెంకటరెడ్డి, వెన్నపూసల సీతారాములు, భీష్మా చారి, రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బారి వీరభద్రం, పెంద్ర అంజయ్య, వినోద, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ



తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు15: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక వివేకానంద సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం అనేక మంది దేశ భక్తులు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని,వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛావాయువులను పీల్చుతూ స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్ అధ్యక్షులు పైండ్ల రాజేష్ మంగళపల్లి యాకయ్య సినీ నటుడు కిన్నెర యాదగిరి చలువాది సత్యనారాయణ కాగు నవీన్ జలగం రవి గట్ల భరత్ గంధం రాజు పప్పుశెట్టి సంతోష్ కుమ్మరికుంట్ల శివ నూకల నవీన్ శీలం శ్రీనాథ్ ఛలపతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎంపీ రఘురాం రెడ్డి



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు15: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడానికి వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి గురువారం ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో వచ్చిన రేవంత్ రెడ్డికి హెలిపాడ్ వద్ద పుష్పగుచ్ఛమిచ్చి శాలువా కప్పారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రాజెక్టు వద్దకు వెళ్లారు.

## శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- శ్రీ రామాంజనేయ దళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్**

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ) ఆగస్టు 15: తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని సాయి నగర్ లో శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఎందరో త్యాగధానుల పోరాట ఫలితం 1947 ఆగస్టు15 బ్రిటిష్ వాళ్ళ నుంచి పొందిన తర్వాత మనకు స్వతంత్రం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ కార్యకర్తలు ఉపాధ్యక్షుడు తూర్పాటి శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ పేర్ల వీరస్వామి, సలహాదారుడు పేర్ల ముత్తయ్య, కిన్నెర శ్రీనివాస్, ప్రచారక్ అధ్యక్షుడు తుర్పాటి కోటేష్, తూర్పాటి సతీష్, పస్తం లక్ష్మణ్, తూర్పాటి సుబ్రహ్మణ్యం,చిల్ల కృష్ణమూర్తి, భూతం సైదులు,చిల్లా బజరంగ్ దళ్ అధ్యక్షుడు తూర్పాటి సతీష్, ఉపాధ్యక్షుడు శివ, కుల పెద్ద మనుషులు చిల్లా వెంకటేశ్వర్లు, తుర్పాటి వెంకటేశ్వర్లు, పేర్ల వెంకటేశ్వర్లు, చిల్ల గురవయ్య, బేడ (బుడగ) జంగం కుల పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు






## కుంభం బద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ కవిత

తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు15: నర్సింహులపేట మండలం వంతడపల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుంభం సుదీర్ రెడ్డి తండ్రి విశ్రాంత ఉపాధ్యాయుడు భద్రారెడ్డి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ మాజీఎంపీ కవిత వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆపద సమయంలో అండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్ తో పాటు తదితరులు ఉన్నారు.

## వంద అడుగుల జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన ఆర్మీ జవాన్



తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు15: తొర్రూర్ పట్టణ కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు కమిటీ చైర్మన్ డా.పి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా ఆర్మీ జవాన్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 100 అడుగుల జాతీయపతాక ప్రతిష్ట నిర్వాహన కమిటీ సభ్యులు, వివిధ పార్టీ నాయకులు,పట్టణపుర ప్రముఖులు, ప్రెస్ ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కానిస్టేబుల్ ప్రశంస పత్రం అందుకున్న రాజారామ్



తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు15: మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి గుగులోతు రాజారాంకు తన ప్రతిభను గుర్తించి ఉత్తమ కానిస్టేబుల్ అవార్డు ప్రశంస పత్రం, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ

తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు15: తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేసిన మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి మండల పట్టణ ప్రదాన కార్యదర్శులు నలమాస ప్రమోద్ కుర్ర శ్రీనివాస్ తొర్రూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె అంకుస్ పులి వెంకన్న లేగల వెంకటరెడ్డి కర్నె నాగరాజు మయూరి వెంకన్న రావిశెట్టి వెంకన్న తూర్పాటి రవి మయూరి వెంకన్న, సీనియర్ నాయకులు జనార్దన్ రాజు కాలు నాయక్ ధరావత్ బాలు గుగులోతు శంకర్ గుగులోతు రమేష్ పేర్ల జంపా కడెం యాకయ్య శీలం లింగన్న జాటోత్ రమేష్ స్వామి నాయక్ పెద్ద బోయిన రామ్మూర్తి బోలగాని శీను బోనగాని వెంకన్న మన్నెం రాములు పాల్గొన్నారు.




# డబుల్ ఇస్మార్ట్ ..ప్రేక్షకులకు నిరాశే




ఇస్మార్ట్ శంకర్'తో రామ్‌లోని సరికొత్త కోణాన్ని దర్శకుడు పూరి జగన్నాథ్ ఆవిష్కరించారు. ఆ కలయికలో కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' రూపొందింది. సంజయ్‌దత్ ఇందులో కీలక పాత్ర పోషించడం సినిమాకి మరింత ఆకర్షణగా నిలిచింది. బిగ్ బుల్ (సంజయ్‌దత్) విదేశాల్లో విలాసాలతో జీవిస్తూ చీకటి సామ్రాజ్యాన్ని నడుపుతుంటాడు. భారతదేశాన్ని ముక్కలు చేయాలనేది అతని కల. అతని కోసం ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 'రా' వేట కొనసాగుతూ ఉంటుంది. ఇంతలో బిగ్‌బుల్ మెదడులో కణితి ఉందని, దాని ప్రభావంతో కొన్ని నెలలు మాత్రమే బతికే అవకాశం ఉందని వైద్యులు చెబుతారు. మరో వందేళ్ల ప్రణాళికలతో బతుకుతున్న బిగ్ బుల్ తాను చనిపోకూడదని, ఎలాగైనా బతకాలనుకుంటాడు. అందుకు మార్గాల్ని అన్వేషించినప్పుడు మెదడులో చిప్ పెట్టుకుని హైదరాబాద్‌లో జీవిస్తున్న ఒకే ఒక్కడు ఇస్మార్ట్ శంకర్ (రామ్) పేరు తెరపైకొస్తుంది. బిగ్ బుల్ మెమొరీస్ అన్నీ కాపీ చేసి, ఇస్మార్ట్ శంకర్ మెదడులోని చిప్‌లో పేస్ట్ చేస్తారు. దాంతో శరీరం ఇస్మార్ట్ శంకర్‌ది అయినా, ఆలోచనలన్నీ బిగ్ బుల్‌వే కాబట్టి అతనికి మరణం ఉండదనేది వాళ్ల ప్లాన్. మరి ఇస్మార్ట్ శంకర్‌లోకి బిగ్ బుల్ ఆలోచనలు వచ్చాక ఏం జరిగింది?ఇస్మార్ట్ ఎలాంటి లక్ష్యంతో ఉంటాడు?అతని సొంత జ్ఞాపకాలు, అతని ప్రేమ, లక్ష్యాలు ఏమయ్యాయి అన్నది చిత్ర కథ. ఇస్మార్ట్ శంకర్' కొనసాగింపునకు తగ్గ సరకున్న కథనే రాసుకున్నాడు పూరి జగన్నాథ్. ఒక లక్ష్యంతో ఉన్న కథానాయకుడి మెదడులోకి మరో వ్యక్తి వస్తే ఎలా అనే కాన్‌ప్లిక్ట్ తొలి సినిమాకి దీటుగానే అనిపిస్తుంది. మరోవైపు ఇస్మార్ట్ పాత్రకు బ్రాండ్‌గా మారిపోయిన రామ్ ఉండనే ఉన్నాడు. ఈసారి ఎలాగైనా హిట్ కొట్టాలని ఎక్కువ జాగ్రత్తపడ్డారో లేక, తన పాత సినిమాల్ని గుర్తు చేయాలనుకున్నాడో తెలియదు. అర్థవంతంగా లేని అలీ ట్రాక్‌తోనూ.. తన శైలి వేగం, పదును లేని కథనంతో చాలా చోట్ల సన్నివేశాల్ని పూరి జగన్నాథ్ సాగదీశాడు. పోశమ్మ కథని పరిచయం చేస్తూ సినిమా మొదలవుతుంది. ఆ ఎపిసోడ్‌తోనే హీరో ప్రతీకారం తీర్చుకోవడం కోసం ఎదురు చూస్తున్నాడని, ఇదొక ప్రతీకార కథ అని అర్థమైపోతుంది. తొలి సన్నివేశంలోనే దాదాపుగా కథ రివీల్ అయిపోయి, చాలాసేపు అక్కడే ఆగిపోతుంది. తెరపై పాత్రలు పరిచయం అవుతుంటాయి, సన్నివేశాలు సాగిపోతుంటాయి తప్ప ప్రేక్షకుడికి మాత్రం ఎలాంటి అనుభూతి కలగదు. రామ్ పోతినేని తన బ్రాండ్ ఇస్మార్ట్ నటనతోనూ, హీరోయిన్‌తో కలిసి చేసే అల్లరే కాస్త ఉపశమనం. మరోవైపు బోకా పాత్రలో అలీ పరిచయం, విచిత్రమైన వేషధారణ కొద్దివరకు హాస్యం పంచినా, ఆ ట్రాక్ సాగుతున్న కొద్దీ ప్రేక్షకులకు చికాకు తెప్పిస్తుంది. ద్వితీయార్ధంలోనైనా మలుపులేమైనా ఉంటాయేమోనని ఎదురు చూస్తే అక్కడా నిరాశే. హీరో ఎందుకు ప్రతీకారంతో రగిలిపోతుంటాడో, బిగ్ బుల్ ఇండియా రాక వెనక ఎవరున్నారో రివీల్ అయ్యే అంశాలు తప్ప మరేదీ ఆకట్టుకోదు. ద్వంద్వార్థాలతో కూడిన చాలా సంభాషణలు, కొన్ని పాత్రల హావభావాలు చాలా చోట్ల ఇబ్బంది పెడతాయి. మదర్ సెంటిమెంట్ పర్వాలేదనిపిస్తుంది. మెమొరీ కాపీ, పేస్ట్ అంటూ కథ రాసుకున్న పూరి జగన్నాథ్ తన సినిమాల్లోని హీరోల్ని, కొన్నిచోట్ల అపరిచితుడు పాత్రని పేస్ట్ చేసి సినిమా తీశాడేమో అనిపిస్తుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో రామ్‌ని చూసినప్పుడు అతని కోసమే పుట్టిన పాత్ర అనిపించింది. మరోసారి ఆ పాత్రపై తన ప్రభావం చూపించాడు రామ్. హుషారైన మేనరిజమ్స్, డ్యాన్స్, డైలాగ్ డెలివరీతో మరోసారి అదరగొట్టాడు. ఈసారి కొన్నిచోట్ల సెంటిమెంట్ కూడా పండించి తన పాత్రకి పూర్తి న్యాయం చేశాడు. కావ్య థాపర్ అందంగా కనిపించింది. పూరి సినిమా హీరోయిన్ అనిపించుకుంది. డ్యాన్స్, యాక్షన్ సన్నివేశాల్లోనూ ప్రభావం చూపించింది. సంజయ్‌దత్ పాత్ర గురించి చెప్పుకోవల్సినంత ఏమీ లేదు. నటన పరంగా ఆయన తక్కువ చేసిందేమీ లేదు కానీ, ఆ పాత్రలోనే బలం లేదు. పూరి సినిమాల్లో అలీ చేసే ట్రాక్‌లు చాలాసార్లు ఫలితాన్నిచ్చాయి. కానీ ఈ సినిమాలో ఆ ట్రాక్ సాగదీతగా అనిపిస్తుంది. మకరంద్ దేశ్‌పాండే, గెటప్ శ్రీను, ఝాన్సీ, ప్రగతి తదితరులు పాత్రల పరిధి మేరకు నటించారు. సాంకేతిక విభాగాల్లో మణిశర్మ సంగీతం, జియాని గియాన్నెలి, శ్యామ్ కె.నాయుడు ఛాయాగ్రహణం మెప్పిస్తాయి. పాటల చిత్రీకరణ, పోరాటాలు కూడా మెప్పించే అంశాలే.

# హరీషం శంకర్.. మార్క్ కనిపించని చిత్రం

## - సాదాసీదాగా సాగిన మిస్టర్ బచ్చన్ మూవీ




స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈసారి బాక్సాఫీస్ పోటీలో నిలిచిన చిత్రాల్లో 'మిస్టర్ బచ్చన్' ఒకటి. టీజర్, ట్రైలర్లలో రవితేజ మార్క్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగా కనిపించడం.. పాటల్లో భాగ్యశ్రీ అందచందాలు ఆకట్టుకోవడంతో ప్రేక్షకుల్లో దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దమ్ము, ధైర్యం, నిజాయితీ కలిగిన ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ బచ్చన్ నమ్మిన విలువల కోసం అవసరమైతే దేశ ప్రధాని మాటకైనా ఎదురు చెప్పేందుకు వెనకాడడు. అతను ఓసారి అవినీతి పరుడైన ఓ పొగాకు వ్యాపారిపై రైడ్ చేసి పెద్ద మొత్తంలో నల్లధనాన్ని పట్టుకుంటాడు. కానీ, పై అధికారులు బచ్చన్‌ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తారు. దీంతో అతను సొంతూరు కోటిపల్లికి వెళ్లి ఆర్కెస్ట్రా ట్రూప్ పెట్టుకుంటాడు. అక్కడే జిక్కీ (భాగ్యశ్రీ)ని చూసి తొలి చూపులోనే మనసు పారేసుకుంటాడు. వీళ్ల ప్రేమను పెద్దల అంగీకారంతో పెళ్లి పీటలెక్కిద్దామనుకుంటున్న తరుణంలో.. బచ్చన్‌కు మళ్లీ ఉద్యోగంలో చేరమని ఆదాయపన్ను శాఖ నుంచి ఫోన్ వస్తుంది. దీంతో ఓవైపు పెళ్లి సెట్టయినా తన డ్యూటీలో భాగంగా ఎంపీ ముత్యం జగ్గయ్య (జగపతిబాబు) ఇంట్లో రైడ్ చేయాల్సి వస్తుంది. దేశ చరిత్రలోనే ఆదాయ పన్ను శాఖ చేసిన ఓ అతి పెద్ద రైడ్‌ను ఆధారం చేసుకొని హిందీ రైడ్‌ను రూపొందించిన సంగతి తెలిసిందే. హరీష్ ఆ కథనే తనదైన శైలి మార్పులు – చేర్పులతో.. రవితేజ మార్క్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ జోడించి సరికొత్తగా తెరపై చూపించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా మాతృకతో పోల్చితే ఈ చిత్ర విషయంలో హరీష్ చేసిన పెద్ద మార్పు.. అక్కడ లేని లవ్‌ట్రాక్‌ను ఇక్కడ జోడించడమే. అదే ఈ సినిమాకి ప్రధాన బలం. ప్రథమార్ధాన్ని నిలబెట్టడంలో.. ప్రేక్షకులకు కావాల్సినంత కాలక్షేపాన్నివ్వడంలో ఈ ట్రాకే ముఖ్య భూమిక పోషించింది. మిస్టర్ బచ్చన్ పేరు వెనకున్న కథ.. ఆ క్యారెక్టర్‌ను ఎస్టాబ్లిష్ చేసిన విధానం అలరిస్తాయి. బచ్చన్ సస్పెండ్ అయ్యి కోటిపల్లికి చేరడంతో కథ రొమాంటిక్ కోణంలోకి మలుపు తిరుగుతుంది. పాత హిందీ క్లాసిక్స్‌తో ముడిపెట్టి నాయకానాయికల లవ్‌ట్రాక్‌ను నడిపిన తీరు.. వాళ్ల మధ్య నడిచే క్యాసెట్స్ ప్రేమ రాయబారాలు అన్నీ ప్రేక్షకుల్ని వెనకటి రోజుల్లోకి తీసుకెళ్లిపోతాయి. దీనికి తోడు మధ్యలో దొరబాబుగా సత్య చేసే అల్లరి ప్రేక్షకులకు కావాల్సినంత వినోదం పంచుతుంది. సరిగ్గా విరామానికి ముందు ముత్యం జగ్గయ్య ఇంటిపై రైడ్‌కు వెళ్లడం.. ఆ తర్వాత అక్కడ బచ్చన్ చేసే యాక్షన్ హంగామా.. కథను రసవత్తరంగా మారుస్తాయి.అయితే ప్రథమార్ధంలో కనిపించిన హరీష్ మార్కు మ్యాజిక్ ద్వితీయార్ధంలో సన్నగిల్లింది. ప్రతినాయకుడి అక్రమార్జనను తవ్వితీసే ప్రక్రియలో హీరో బుర్రకు పదును పెట్టే సన్నివేశాలు కొన్ని అయినా ఉంటే బాగుండేది. ఆరంభంలో జగ్గయ్య పాత్రను కరుడుగట్టిన విలన్‌లా చూపించినప్పటికీ.. తన నుంచి బచ్చన్‌కు ఎలాంటి సవాళ్లు ఎదురవవు. దీంతో కథలో సంఘర్షణ తగ్గింది. మధ్యలో సిద్ధు జొన్నలగడ్డ యాక్షన్ సీక్వెన్స్ కథకు కాస్త ఊపు తీసుకొచ్చినా, ఒక సాధారణ క్లైమాక్స్‌తో సినిమా ముగుస్తుంది.

# చిత్రసీమలో కొనసాగాలా వద్దా అన్నది ప్రేక్షకుల నిర్ణయం

## - ఎమర్జెన్సీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కంగనా రనౌత్



నటనకు ఫుల్‌స్టాప్ పెట్టనున్నారంటూ వస్తోన్న వార్తలపై కంగనా రనౌత్ మరోసారి స్పందించారు. తన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె ఈ విషయంపై మాట్లాడారు. ఇండస్ట్రీలో కొనసాగాలా.. లేదా అనేది ప్రేక్షకులు నిర్ణయిస్తారన్నారు. 'నేను నటిగా కొనసాగాలా.. వద్దా అనేది ప్రేక్షకుల తీర్పుపై ఆధారపడి ఉంటుంది. రాజకీయాల్లోకి వస్తానని ఎప్పుడూ అనుకోలేదు. కానీ, ప్రజలు నన్ను గెలిపించి నాయకురాలిని చేశారు. ఏ పార్టీ తరపున పోటీ చేశాననేది పక్కన పెడితే.. నేను ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు బలంగా కోరుకున్నారు. అందుకే నన్ను గెలిపించారు. అలాగే 'ఎమ్జంగ్గ÷న్సీ' ఫలితంపై నా నటన జీవితం ఆధారపడి ఉంది. నేను అనుకున్న విజయం సొంతమైతే ఇండస్ట్రీలో ఉంటాను. ఒకవేళ రాజకీయాల్లో నా అవసరం ఎక్కువ ఉందని భావిస్తే ఆ రంగంలోనే కొనసాగుతా. మనకు అవసరమైన, గౌరవనీయమైన చోట ఉండాలి. ప్రస్తుతానికి ఈ విషయంలో నేను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు' అని చెప్పారు. ఇక కంగనా నటించిన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. పలు వాయిదాల అనంతరం సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారు. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తూ నిర్మాతగానూ వ్యవహరించిన కంగనా ఇందిరాగాంధీ పాత్రలో నటించారు. జయప్రకాష్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పాత్రలో శ్రేయస్ తల్పడే కనిపించనున్నారు.

# తెలంగాణ సంస్కృతికి దగ్గరగా పొట్టేల్




మల్లేశం, వకీల్‌సాబ్ సినిమాలతో నటిగా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న టాలీవుడ్ భామ అనన్య నాగళ్ల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పొట్టేల్. 'సవారీ' ఫేం సాహిత్ మోత్ఖురి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు.గుర్రంగట్టు ప్రాథమిక పాఠశాల ముందు తన కుటుంబంతో దిగిన లుక్ ఒకటి షేర్ చేస్తూ.. ఈ మూవీని దసరా కానుకగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే విడుదల తేదీ ఎప్పుడనేది క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. పొట్టేల్ నుంచి లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలను ప్రతిబింబింబే బోనాల పండుగను హైలెట్ చేస్తున్న దృశ్యాలు.. వేడుకల్లో అమ్మవారి ముందు పొట్టేల్‌ను బలి ఇవ్వడం, జోగిని రంగం ప్రదర్శించడం లాంటి విషయాలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ చిత్రాన్ని ఎన్‌ఐఎస్‌ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిధి క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# చియాన్ విక్రమ్ నటన అదుర్స్

## - తంగలాన్‌పై ప్రేక్షకుల ఛీర్స్

విలక్షణతకు మారు పేరు చియాన్ విక్రమ్. తను గతంలో నటించిన 'శివపుత్రుడు, అపరిచితుడు, నాన్న, ఐ' వంటి చిత్రాలెన్నో ఆయన ప్రత్యేకతకు అద్దం పడుతుంటాయి. ఆ కోవలోనే తాజాగా వచ్చిన చిత్రం 'తంగలాన్'. రజనీకాంత్‌తో కబాలి, కలా వంటి చిత్రాలను రూపొందించిన పా రంజిత్ ఈ సినిమాకు దర్శకుడు. ఆగష్టు 15 స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే చాలా ప్రాంతాలో సనిమా విడుదలవడంతో అనేక మంది మూవీని చూసి తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. విక్రమ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ ఈ చిత్రమని, విక్రమ్ నటనకు ఓ దండం అంటూ చాలా మంది హ్యాట్సాప్ చెబుతున్నారు. మరికొంతమంది ఓ మెట్టు పైకెక్కి విక్రమ్ ఓ పది మంది కమల్‌హాసన్‌లను చూసినట్లుగా ఉందని కొనియాడుతున్నారు. పార్వతి, మాళవికల నటన న్యాచురల్‌గా ఉందని, పా రంజిత్ తీసుకున్న స్జబెక్ట్ ఎక్సలెంట్‌గా ఉందంటున్నారు. సినిమా కోరాల్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యం కేజీఎఫ్ కన్నా బాగా చయించారని పోస్టు చేస్తున్నారు. అదేవిధంగా జీవీ ప్రకాశ్ సంగీతం సినిమా రేంస్థాయిని రెట్టింపు చేసిందని ముఖ్యంగా బ్యాగ్రౌండ్ స్కోర్ గూస్ బంప్స్ తెచ్చేలా ఉందంటూ చాలామంది సినిమాను ఆకాశానికెత్తేస్తున్నారు. తమిళనాట అయితే అభిమానుల సందడి వీర లెవల్‌లో ఉంది, విక్రమ్‌కు అస్కార్ వచ్చేఏస్తుందనేలా కామెంట్లు చేస్తున్నారు. ఈ మూవీ తమిళ బాహుబలి అని పేరు పెట్టేస్తున్నారు.



# మరో సినిమాను లైన్‌లో పెట్టిన విశ్వక్‌సేన్

టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్ ఇటీవలే గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. ప్రస్తుతం రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో మెకానిక్ రాకీ సినిమాలో నటిస్తున్నాడు విశ్వక్ సేన్. ఈ మూవీలో మీనాక్షి చౌదరి, శ్రద్ధాశ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా విశ్వక్‌సేన్ కొత్త సినిమా వివిఎస్ 13 ప్రీ లుక్ విడుదల చేయగా.. విశ్వక్‌సేన్ వైట్ షర్ట్ అండ్ ఖాకీ ప్యాంట్‌లో పిస్తోల్‌తో గ్యాంగ్ వార్‌ను నియంత్రించే పోలీస్‌గా కనిపిస్తున్న హాఫ్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. తాజాగా వివిఎస్13 లాంచ్ చేశాడు విశ్వక్‌సేన్. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. శ్రీధర్ గంటా కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రొడక్షన్ నంబర్ 8గా రానున్న ఈ




మూవీ షూటింగ్ త్వరలోనే షురూ కానుంది. నానితో దసరా లాంటి బ్లాక్ బస్టర్ హిట్‌ను అందించిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి దీనిని తెరకెక్కిస్తున్నాడు. హిట్ తర్వాత ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ మరోసారి పోలీసాఫీసర్ గెటప్‌లో కనిపించబోతున్నాడు. హై ఆక్టేన్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో కన్నడ భామ సంపద హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి కిశోర్ కుమార్ సినిమాటోగ్రఫర్.